01 page 4_01 page 4.qxd 03-03-2026 PM 11:11 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
4 మార్చి 2026 బుధవారం పేజీలు 4

# 9వ తేదీ సీఎం డోన్‌కు రాక..

**: ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోట్ల జాయింట్ కలెక్టర్**



**డోన్ మార్చ్ 3 ప్రభాతవార్త :** ఈనెల తొమ్మిదో తేదీన డోన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్నట్లు ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు డోన్ మండలం పరిధిలోని కొత్త బురుజు గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు గ్రామంలో హెలికాప్టర్ దిగే ప్రదేశాన్ని బహిరంగ సభ ప్రదేశాన్ని వారు పరిశీలించారు మారుమూల గ్రామమైనందున గ్రామంలో ఎటువంటి చిన్న సమస్య కూడా రాకుండా ఏర్పాట్లను చేయాలని డి.ఎస్.పి శ్రీనివాసులకు సూచించారు ఏర్పట్లలో భాగంగా ఆర్డీవో నరసింహులు తాసిల్దార్ రవికుమార్ ఆర్ అండ్ బి డి ఈ సిఐలు రాకేష్ ఇంతియాజ్ భాషా మండల సర్వేర్ టిడిపి నాయకులు వలసల రామకృష్ణ వెంకట్ నాని పల్లె శ్రీనివాస్ యాదవ్ గిడ్డారెడ్డి పంచాయతీరాజ్ ఏఈ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## మంత్రాలయంలో..
# అక్రమ ఇసుక రవాణా..!

- : ఎవరి వాటాలు ఎంతో రాఘవేంద్రుడికే తెలియాలి
- : మా వాటాలు మాకు అందితే సరి అంటున్న ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు
- : ఎవరి వాటాలు వారికి అందినట్లు సమాచారం
- : చోద్యం చూస్తున్న సంబంధి జిల్లా అధికారులు

2లో



**మంత్రాలయం టౌన్, మార్చి 3, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తుంగభద్ర నదిలో స్నానం ఆచరించిన, నాటి శ్రీ రాఘవేంద్ర స్వామి, తుంగభద్ర నది, నేడు అక్రమ ఇసుక రవాణాతో.. తుంగభద్ర నది కన్నీటి ఘోషతో విలపిస్తుందని మంత్రాలయం గ్రామస్తులు భక్తులు అంటున్నారు. అలాగే తుంగభద్ర నదిలో చీకటి పడినా.. పగటిపూటైనా తగ్గేది లేదంటూ అక్రమ ఇసుక రవాణా దారులు సిండికేట్ గా మారి తుంగభద్ర నదిని తోడేళ్ల అక్రమ ఇసుక రవాణా దోచేస్తున్నా.. పట్టించుకునే నాథులే కరువయ్యారని భక్తులతో పాటు తుంగభద్ర నది తీర వాసులు అంటున్నారు. ఎవరికి రావాల్సిన వాటాలు వారి కందినట్లు అందుకే.. ఇదే అదునుగా, భావించి ఇష్టానుసారంగా తుంగభద్ర నదిని అక్రమ ఇసుక రవాణా దారుల ట్రాక్టర్ యజమానులు అధికారులు అండతో...



# టమోటా.. రైతుకు కన్నీళ్లు..!

- టమోటాకు కనీసం ధర లేక అప్పుల పాలు
- కిలో రెండు రూపాయలకు పడిపోయిన ధర
- రవాణా ఖర్చులు కూడా రాని వైనం
- వ్యాపారుల సిండికేట్ మాయాజాలం



**టమోటా రైతుకు మళ్ళీ కష్టం వచ్చింది. కష్టపడి పండించిన పంటను చేతులారా రోడ్డుపై పారేస్తున్నారు. రాత్రి పగలు కష్టపడి పంట పండించారు. అనుకున్న దానికన్నా అధికంగా పంట వచ్చింది. కానీ దళారులు, వ్యాపారులు, ప్రభుత్వం సహకరించడం లేదు. వేల రూపాయల పెట్టుబడితో పంటలు పండిస్తే... కనీస ధర కూడా రావడం లేదు. చివరకు పంటను మార్కెట్కు తరలించే రవాణా ఖర్చులు కూడా లేకపోవడంతో... టమోటా రైతన్న కుదేలైపోయాడు.**



**కర్నూలు,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వేల మంది రైతులు టమోటా సాగు చేసి లబోదిబోమంటున్నారు. ఇలా జరిగిన ప్రతిసారి నాయకులు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ పెట్టిస్తామంటూ ఓదారుస్తున్నారు. కర్నూలు జిల్లాలో పత్తికొండ, ఆలూరు, కోడుమూరు, ఎమ్మిగనూరు తదితర నియోజకవర్గాలలో వేల హెక్టార్లలో టమోటా పంటను సాగు చేస్తారు. ఆ ప్రాంతంలో ఉద్యానవన పంటలు సాగు చేయడానికి..

• వివరాలు 2లో

## కూలీల ఆటో బోల్తా.. మహిళ మృతి

**: తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం నంద్యాల ఆసుపత్రికి తరలింపు**





**బనగానపల్లె మార్చి 3 ప్రభాతవార్త:** మిరప కోతలకు వెళ్ళివస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఒక మహిళ మృతి చెందాగా మరికొందరు గాయల పాలయ్యారు. ఇందుకు సంబందించిన వివరాలు మండలంలోని పసుపల గ్రామానికి చెందిన కూలీలు ప్రతిదినం మిరప కోతలకు ఆటోలో టంగుటూరు గ్రామానికి వెళ్లి వచ్చేవారు. మంగళవారం కూడా కూలి పని ముగుంచుకొని తిరిగి ఆటోలో ప్రయాణ మయ్యారు. అయితే దద్దనాల చెరువు దగ్గర చంద్రాయుడు గొంది టర్నింగులో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటో కూలీల మీద పడింది. దింతో బోయ చందనం శేషమ్మ( 58) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మిగతావారు గాయపడ్డారు. ఆటోలో కూలీలు మొత్తం 15 మంది ఉన్నారు వారిలో బోయ శేషమ్మ మృతి చెందగా మిగతా కూలీలు బాలమ్మ చాకలి లక్ష్మి రంగమ్మ అనే కూలీలకు గాయాలు అయ్యాయి. అక్కడ ఉన్నవారు గమనించి క్షేత్ర గాత్రులను బనగానపల్లె ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. కొందరు బనగానపల్లె లో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు . తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు రెఫర్ చేశారు మృతురాలు బోయ చందనం శేషమ్మ కు భర్త కుమారుడు ముగ్గురు కూతుర్లు ఉన్నారు కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు.మృతురాలి భర్త ఫిర్యాదుమేరకు మృతురాలి పోస్టుమార్ట్ నిమిత్తం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పొలంలో పత్తి దగ్ధం..!



**హొళగుంద, మార్చి 03, ప్రభాతవార్త;** హొళగుంద సమీపంలోని ఎస్ఎస్ ట్యాంకుకు వెళ్లే మార్గంలో బోయ బణిగ నరసప్ప అనే కౌలు రైతుకు చెందిన పొలంలో మంగళ వారం ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో దాదాపు 10 క్వింటాళ్ల వరకు పత్తి కాలిపోయింది. సదరు రైతు 14 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని అందులో పత్తి సాగు చేశాడు. పొలం లో కొన్నిసార్లు మాత్రమే కోత కోసినా రైతు ఇంకాచివరి దశలో ఉన్న పత్తిని కోత కోసి దాదాపు 15 క్వింటాళ్ల వరకు పొలంలో నిల్వ ఉంచాడు. మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు రైతు పొలానికి కొద్ది దూరంలో గట్టుపై బీడీ తాగి వేశరో తెలియదు గానీ మంటలు చెలరేగి నరసప్ప నిల్వ ఉంచిన పత్తికి వ్యాపించి దాదాపు 8 క్వింటాళ్లకు పైగా కాలిపోయింది. ప్రమాదం తెలుసుకుని బాధితులతో పాటు చుట్టుపక్కల రైతులు మంటలను ఆర్పడంతో కొద్ది వరకు మాత్రమే పత్తి మిగిలింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.60 వేలు వరకు నష్టం వాటిల్లిందని, పెట్టుబడుల కోసం చేసిన అప్పుతో పాటు కౌలు ఎలా తీర్చాలో తెలియడంలేదని రైతు వాపోయాడు. బాధితా రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి పేదకు ఇంటి స్థలం ఇస్తాం : మంత్రి బీసి

**: బనగానపల్లె పల్లె అవుకు మెట్టవద్ద ఇళ్ల స్థలాల పరిశీలన**



**బనగానపల్లె మార్చి 3 ప్రభాతవార్త:** పట్టణంలోని అవుకు మెట్ట వద్ద పేదలు గూడు నిర్మించుకొనేందుకు అవసరమైన ఇంటి స్థలాలను రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి మంగళవారం రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను బనగానపల్లె ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 3200 నుండి 3500 మందికి ఇళ్ల స్థలం ఇస్తామని అందులో వారు ఇళ్ళు నిర్మించు కోవాలని అన్నారు. అయితే ఈ భూములు దేవాదాయ శాఖ పరిధిలో ఉండడంతో కొంత ఆలస్యమైందని ఈ భూములకు ప్రత్యా మ్నాయ భూములు చూసిన వెంటనే ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆర్డీవో వై నరేంద్రనాథ్ రెడ్డి, తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి రెవిన్యూ సిబ్బంది పోలీసులు టిడిపి నాయకులు కార్యకర్తలు మంత్రి వెంట ఉన్నారు.

## బాల్య వివాహాల ద్వారా పిల్లల జీవితాల్లో సమస్యలు : ఎంపీ




**కర్నూలు మార్చి03 ప్రభాతవార్త ప్రతినిధి :** బాల్యం అనేది అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం మరియు శారీరక, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...బాల్య వివాహ విముక్తి భారత్ పేరుతో కోనేరు ఎన్.జీ.ఓ సంస్థ, మహిళా, శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా చేపట్టిన వంద రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. .. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల పిల్లల చదువులు మధ్యలో ఆగిపోయి జీవితాంతం సమస్యలు ఎదురవుతాయని, ఈ దురాచారాన్ని అరికట్టడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు...ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ కోఆర్డినేటర్ మోనిక,సి ఎస్ ఎం రామాంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్ మునుస్వామి, గ్రామ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు...

## భారీ అగ్నిప్రమాదం

**– 400 కూలర్లు దగ్ధం**



**కర్నూలు అర్బన్ మార్చి 3 ప్రభాతవార్త :** కర్నూలు పట్టణంలోని బాలాజీ నగర్ ప్రాంతంలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బాలాజీ నగర్‌లోని కూలర్ల తయారీ కేంద్రం-గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి భారీ నష్టం సంభవించింది. గోదాంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ సామగ్రి కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, అక్కడ పని చేసే సిబ్బంది వంట కోసం తీసుకొచ్చిన రెండు గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు మొదలైనట్లు తెలుస్తోంది. సిలిండర్లు పేలిన ప్రభావంతో గోదాంలో ఉన్న కూలర్లు ఒక్కసారిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో దాదాపు 400 కూలర్లు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలుస్తుంది. భారీగా పొగలు అలముకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. సమయానికి స్పందించడంతో అగ్ని మరింత విస్తరించకుండా నివారించగలిగారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు ఉన్నాయి. ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# రమణీయం.. శ్రీప్రహ్లాద వరుదుని రథోత్సవం



**ఆళ్లగడ్డ, మార్చి 3, ప్రభాతవార్త,:** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ సమక్షంలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 11వ రోజు మంగళవారం దిగువ అహోబిలంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో రథోత్సవం రమణీయంగా జరిగింది. ఉత్సవమూర్తులైన శ్రీప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలకరించి పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా తీసుకువచ్చి రథరంలో ఆశీనులను చేశారు. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా పీఠాధిపతి స్వామివారికి పూజలు నిర్వహించగానే గోవిందనామ స్మరణ మధ్య రథం ముందుకు సాగింది. ఆలయ మాడవీధుల గుండా రథోత్సవం అంగరంగ వైభవంగా రమణీయంగా నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ కళ్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి అవకాశంలేని భక్తులను రథోత్సవంలో దర్శించుకుంటే సకల శుభాలు సిద్ధిస్తాయన్నారు. ఈరథోత్సవంలో నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి, ఆయన సోదరుడు గంగుల సుదర్శన్‌రెడ్డి, కుమారుడు ఫనికృష్ణారెడ్డి, గంగుల భరత్ సింహారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కెడిసిసి మాజీ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. రథోత్సవంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఏఎస్పీ యుగందర్‌బాబు ఆధ్వర్యంలో ఎస్ఐలు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈరథోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా అహోబిల గిరులు గోవింద నామస్మరణతో మారుమోగాయి.



# రంజాన్ మాసం.. పవిత్రమైనది

**: రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఈరోజు సాయంకాలం నగరంలోని పలుచోట్ల కార్యక్రమంలో పాల్గొని రంజాన్ ఎంతో పవిత్రమైన మాసం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని రోజా మసీదుతో పాటు పోలీస్ లైన్ మసీదు, ధర్వేశ్ ఖాద్రి మసీదులో ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మసీదులో ఉపవాసాలు విరమించిన ముస్లిం సోదరులకు విందు వడ్డించారు. అనంతరం పోలీస్ లైన్ మసీదు తో పాటు ధర్వేశ్ ఖాద్రి మసీదులో నూతనంగా ఏర్పాటు చేసిన మిలార్ లను ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో మసీదులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మసీదు కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. నగరంలోని ఇతర మసీదుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, మసీదు కమిటీ ప్రెసిడెంట్లు షేక్ యూనిస్, మెహబూబ్ ఖాన్, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి




**బనగానపల్లె మార్చి 3 ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని జ్వాలా పురం గ్రామంలోమంగళవారం రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను స్వయంగా రైతులకు అందజేశారు. కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్, స్థానిక తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, రెవెన్యూ అధికారులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కలెక్టరు గారూ ఈ అంతిమ యాత్ర కష్టాలు కాస్త చూడండి ప్లీజ్..

ఈ మానవ జన్మ ఒక సంత (మార్కెట్) లాంటిది మార్కెట్‌కు వస్తుంటారు తిరిగి వెళ్లుతారు అలాగే ఇది ఒక నాటకము ఈ నాటము ముగిసిన పిదప ( పైకి ) ఇంటికి వెళ్లక తప్పదు అలాగే మావన జన్మ ముగియగనే మట్టిలో కులువక తప్పదు. మనిషి భూమి మీదపడటము కంటే మృతి చెందిన సమయం చాలా గొప్పది. ఎందుకుంటే ఈ లోకమనే సంతముగించుకుని అక్కడికి (పైకి) వెళ్లుతుంటారు కాబట్టి కడసారి చూడటానికి అందరు వస్తారు. అ సమయంలో బందువుల, శుత్రువులు కూడా దగ్గరుండి కాటికి సాగనంపుతారు. అయితే ఇక్కడ అ కాటికి వెళ్లడానికి సరైన రస్తా కూడా లేక అంతిమ యాత్రలో స్వశానముకు తీసుకుని వెళ్లుతున్న సమయంలో శవముతో పోతే పడుతూ లేస్తు తీసుకుని వెళ్లుతున్న వైనము నంద్యాల జిల్లాలోని ఉయ్యాలవాడ మండలంలోని బోడెయమ్మనూరు గ్రామంలో శవాలను తీసుకుని వెళ్లుతున్న వైనము ఇది.



**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలోని బోడెమయ్యనూరు గ్రామంలో అన్ని కులాలకు సంబందించిన వారు జీవనము సాగిస్తున్నారు. అయితే ఇక్కడ ఒక రెడ్డి సామాజిక వర్గంనకు మాత్రమే సరిఅయిన స్వశానము అక్కడికి మృతి చెందిన వారికి మోసుకునివెళ్లడానికి సరైన దారులు కూడ ఉన్నాయి. కాని మిగతా సామాజిక వర్గానికి చెందిన వారికి స్వశానములు ఉన్నా కూడా వారిని అక్కడికి తీసుకుని వెళ్లి దహణ సంస్కారాలు చేయడానికి వెళ్ల రస్తా లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఉయ్యాలవాడ తర్వాత అతి పెద్ద గ్రామపంచాయితీ కూడ బోడెయమ్మనూరు గ్రామమే దీనికి మజరా గ్రామంకూడా ఉంది అది పుచ్చకాలపల్లె రెండు గ్రామాలు కలిపితే అతి పెద్ద గ్రామపంచాయితి. ఇక్కడ అదికముగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అదిపత్యము కొనసాగుతుంది. అయితే ఈ సామాజిక వర్గానిక అన్ని వసతులు ఉన్నాయి కాని మిగతా వారికి మాత్రమే కనీసము శవాన్ని తీసుకుని వెల్లడానికి దారి కూడా లేదు. ఉదాహారణకు ఇటీవల ముస్లీం సామాజిక వర్గానికిచెందిన వ్యక్తి మరణించడము జరిగింది. ఈయనకు చుట్టుపక్కల చాలా గ్రామల్లో బందు గణము ఉండటముతో అయన అంతిమ యాత్రకు చాలా మంది రావడము జరిగింది. అయితే శవాన్ని మోసుకుని వరి చేనులగట్ల మీద పడుతూ లేస్తు వెళ్లడము ప్రబాతవార్త ప్రతినిది కంట బడటముతో దానిని పోటో తీసి విషయాలు అరా తీయగా అక్కడ చాలా అసక్తికరమైన విషయాలు చెప్పారు. ఎక్కడ ఎన్నో సంత్సరాలుగా మా బ్రతుకులు ఇలాగే వెళ్లదీస్తున్నాము, ఎంతో మంది అది కారులకు ఈవిషయాలను చెప్పాము. చూస్తాం, చేస్తాం అనడము తప్ప చేసింది శూన్యమని వాపోయారు, గ్రామానికి వచ్చిన జన్మభూమి, ప్రజలవద్దకు పాలన ఇలా ఎన్నో ప్రభుత్వం కార్యక్రమాలు వినతి పత్రాలు ఇచ్చాము కాఇన అ పత్రాలు మండల పరిషత్ కార్యాలయం వరకు కూడ పోయిన దాఖనాలు లేవని చెప్పారు. ఈ మా దీన స్థితిని చూసి ప్రస్తుత కలెక్టరు గారైన మాకు న్యాయం చేసి స్వశానమునకు దారి ఏర్పాటు చేయాలని ముస్లీంపెద్దలు కోరుతున్నారు.

## మంత్రాలయంలో..అక్రమ ఇసుక రవాణా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పాటు, ప్రజా ప్రతినిధులు అండ ఉండడంతోపాటు,మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. అంతేకాకుండా ఇంత విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని, తుంగభద్ర నది భూగర్భ జలాలు ఇంకుతున్న వేసవికాలంలో ప్రజలకు త్రాగు నీరు అందకపోయినా, తుంగభద్ర నది తీరాన రైతుల కష్టాలు అధికారులకు పట్టవని నియోజకవర్గ ప్రజలు, ఆయా గ్రామాల రైతులు అంటున్నారు. అలాగే ఈ ట్రాక్టర్ యజమానులు ఉమ్మడిగా కుమ్మక్కుగా మారి, అధికారులకు, రాజకీయ నాయకులకు, మిగతా వ్యక్తులకు ధన రూపంలో లక్షల్లో సమర్పించి,కేవలం పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు మాత్రమే ట్రాక్టర్ యజమానులను స్థానిక తాసిల్దారు పట్టుకొని వారికి జరిమానా విధించడం ఇక్కడ పరిపాటిగా మంత్రాలయంలో మారిందని గ్రామ ప్రజలు నవ్వుకుంటు న్నారు. అలాగే కేవలం ప్రజలను మెప్పు కొరకు 200 ట్రాక్టర్ల పైగా తిరుగుతున్న, అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న, రెండు మూడు ట్రాక్టర్లను పట్టుకొని జరిమానాలు విధిస్తూ, చేతులు దులుపు కుంటారన్న విమర్శలు లేకపోలేదు,నాటినుండి నేటి వరకు తుంగభద్ర నది అమ్మను పందికొక్కుల అక్రమ ఇసుకరాయుళ్లు తోడేస్తున్న ప్రజలకు తాగునీటి కష్టాలు తెస్తున్న రైతులకు పంటలకు నీరు అందకపోయినా మాకేంటి లే, మాకు రావలసిన మా వాటాలు మాకు అందుతున్నాయి అన్న రీతిలో అధికారులు ప్రజాప్రతినిధులు స్పందిస్తున్నారని ప్రజలు రైతుల ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా,దీన్ని అరికట్టాల్సిన స్థానిక నాయకులు అధికారులు పోలీసులు తమకు రావలసిన వాటాలు అందితే చాలు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని, ఇప్పటికే ట్రాక్టర్ యజమానులు లక్షల్లో అధికారులకు ప్రజాప్రతినిధులకు మిగతా వారికి లక్షల్లో సమర్పించినట్టు విశ్వసనీయత సమాచారం, మరి ఎవరి వాటాలు ఎంతో ఆ రాఘవేంద్రుకే తెలియాలని నియోజకవర్గ ప్రజలు భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జిల్లా ప్రతినిధులు స్పందించకపోతే తుంగభద్ర నది గోశమ్మ మీ కుటుంబాలకు శాపంగా మారుతాయి అని రైతులు గ్రామ ప్రజలు అంటున్నారు. మరి జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి..

## ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌పై దుష్ప్రచారం చేయడం తగదు



**ఆదోనిలీగల్, మార్చి 03, ప్రభాతవార్త;** ప్రజలకు విశేష సేవలందిస్తున్న ఆర్బిటట్‌డయాగ్నోస్టిక్ ల్యాబ్‌పై దుష్ప్రచారం చేయడం తగదని ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్ డైరెక్టర్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వినయ్ పేర్కొన్నారు. మంగళశారం స్థానిక ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లోని ల్యాబ్‌లో ఐఎంఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సైఫుల్లా, డాక్టర్లు శాంతి జ్యోతి, మధుసూదన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్ సేవలను మెచ్చి ఎన్నో అవార్డులు ప్రభుత్వం ద్వారా పొందిన సంస్థపై ఇలా దుష్ప్రచారం చేయడం తగదన్నారు. మెరుగైన పరీక్షలు నిర్వహణ, నాణ్యమైన స్కానింగ్ కోసం 2020లో ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌ను నెలకొల్పామన్నారు. కరోనా సమయంలో నామమాత్రం చార్జీలతో ఎంతోమందికి పరీక్షలు నిర్వహించి నివృత్తి పరిచామన్నారు. తమ సేవలను మెచ్చిన ప్రభుత్వం పలు అవార్డులు ఇచ్చి ప్రశంసించారని గుర్తు చేశరు. సేవా దృక్పథం కలిగిన ఆర్బిట్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లో బాధ్యతాయుతమైన వారు విధులు నిర్వర్తిస్తూ రోగులకు నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహిస్తూ సేవలు అందిస్తున్నారన్నారు. అలాంటి తమ సిబ్బందిపై నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించడంతగదన్నారు. పత్తికొండ మండలం హోసూరుకు చెందిన మహేష్ అనే వ్యక్తి గోడ కూలిన ఘటనలో తీవ్ర గాయాలపాలయ్యాడన్నారు. పరీక్షల నిమిత్తం సోమవారం నడుచుకుంటూనే వచ్చాడన్నారు. తలకు గాయం కావడంతో ముందుగా సిటీ స్కాన్ తీశామన్నారు. ఎంఆర్ఐ స్కాన్ తీసే సమయంలో మిగతా రోగులు కూడా ఉండడం వల్ల సీరియల్ ప్రకారం చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అప్పట్లోనే ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లగా పక్కనే ఉన్న వంశీ చైతన్య ఆసుపత్రి ఐసీయూలో వారి బంధువుల సమక్షంలో చేర్పించామన్నారు. అక్కడ వైద్యులు సీపీఆర్ చేసిన పల్స్ రాలేదని అంతలోనే మృతి చెందాడన్నారు. ల్యాబ్‌లో కేవలం పరీక్షలు మాత్రమే నిర్వహించడం తప్పా వైద్యం ఉండదని తెలుసుకోవాలన్నారు. తమ ల్యాబ్‌లో కనీసం ఇంజెక్షన్, ట్యాబ్లెట్‌లు కూడా ఇచ్చే అవకాశం లేదన్నారు. సీఈరియస్‌గా ఉన్న రోగిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపే ముందు పలుమార్లు ఆయా డాక్టర్లు తమకు సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అవేమీ లేకుండానే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి నేరుగా పరీక్షల కోసం మృతుడు మహేష్ మరికొందరు వచ్చారన్నారు. బాధ్యతతో రోగికి పరీక్షలు నిర్వహించడం తప్పా అంటూ ప్రశ్నించారు. ల్యాబ్ సేవలపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని తమ సేవలను నిందించడం బాధేసిందన్నారు.

## నల్సా న్యూ మాడ్యుల్ అవగాహన సదస్సు..



**నందికొట్కూరు,మార్చి 3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు మంగళవారం పల్లె ప్రియాంక సేవా సమితి అధ్యక్షులు రిటైర్డ్ జిల్లా జడ్జి పి.మోహన్‌రావు సౌజన్యంతో మండల న్యాయ సేవాధికార సంస్థ శ్రీకాళీ ప్రసాద అశ్రిత ఆశ్రమంలో ఏర్రాటు చేసిన నల్సా న్యూ మాడ్యూల్ అవగాహన సదస్సుకు నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతు తల్లిదండ్రులు మరియు వృద్దుల పౌరుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 ప్రకారం పిల్లల నుండి నిరాదరణకు గురైన తల్లిదండ్రులు చట్టం ప్రకారం వారి నుండి భరణ: పొందే హక్కు కలదని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం విద్యా హక్కు, 1098 హెల్ప్‌లైన్, మహిళా హెల్ప్‌లైన్ నెంబరు 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ నెంబరు 1098, దివ్యాంగుల హెల్ప్‌లైన్ 14456 మొదలకు అంశాలపై జడ్జి వివరించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్దులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ఫిర్యాదులను స్వీకరించారు. మొక్కలను నాటి ఆశ్రమం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణి చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శరభయ్య, ఏజిపి మహేశ్వరుడు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అరెస్టులతో చంద్రబాబు ఉద్యమాన్ని అపలేరు..

**నందికొట్కూరు,మార్చి 3,ప్రభాతవార్త:** అంగన్వాడీ వర్కర్లకు సి.ఎం. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని అమలు చేయమని శాంతియుతంగా విజయవాడలో అలంకార్ చౌకు వద్ద ధర్నా చేస్తుంటే అరెస్టు చేయడం దారుణమని అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు నాయకులు విమర్శించారు. ధర్నాకు వెళ్ళిన ఏపి అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం స్తానిక పోలీసు స్టేషన్ వద్ద అంగన్వాడీలు ధర్నా చేశారు. ఈ సంధర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన అధ్యక్షురాలు మధార్‌బీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతు అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , మే నెల అంత వేసవి సెలవులు ప్రకటించాలని, మిని అంగన్వాడీ సెంటర్లను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని వారు కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం మొండి వైఖరి విడిచి అంగన్వాడీల న్యాయ సమ్మతమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్ష:లో ఆంధోళనను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్, ఉస్మాన్‌బాష. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నేర నివారణే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా విజిబుల్ పోలిసింగ్



**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త, ప్రతినిధిః** జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలిసింగ్‌లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించ డంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో ముఖ్యమైన కూడలిల్లో వాహనాల తనిఖీ నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనాలు స్వీయ క్రమశిక్షణతో రహదారి నియమాలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు కొంతవరకు నియంత్రించవచ్చన్నారు. త్రిబుల్ రైడింగ్ ఓవర్ లోడ్, మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) వంటి నిబంధనలు ఉల్లంఘించరాదని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియబంధనలు కేవలం జరిమానాల కోసం కాదని మీ కుటుంబ సభ్యుల కోసం మీరు సురక్షితంగా మీ గమ్యస్థానాలకు చేరుకునేలా చేయడమేనని పోలీసులు గుర్తుచేశారు.

## అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాస్తారోకో




**మంత్రాలయం, మార్చి 03, ప్రభావతార్త;** అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా మంగళవారం మంత్రాలయంలో అంగన్‌వాడీల ఉద్యోగులు మంగళవారం రాస్తారోకో చేపట్టారు. స్థానిక జెడ్పీ హెచ్ఎస్ స్కూల్ నుంచి ప్రారంభమై రాఘవేంద్ర సర్కిల్ మీదుగా వచ్చి అంబేడ్కర్ సర్కిల్‌లో దాదాపు అరగంటపాటు రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ మంత్రాలయం మండల అధ్యక్షులు విశాలాక్షి, ద్రాక్షాయణి, సీఐటీయూ మంత్రాలయం నాయకులు హెచ్.జయరాజు మాట్లాడారు. వేతనాలు పెంచాలని అంగన్‌వాడీలు శాంతియుంగా ప్రజాస్వామ్యబద్ధంగా విజయవాడలోని అలంకార్ సెంటర్‌లో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం తెల్లవారుజామున 4 గంటల సమయంలో టెంట్లను కూల్చివేసి అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన అంగన్‌వాడీలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి, సంక్షేమ పథకాలు అమలు చేసి, పీఎఫ్, ఈఎస్ఐ బీమా సౌకర్యాలను కల్పించాలన్నారు. లేనిపక్షంలో దశలవారీగా మరో ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు ప్రమీల, లావణ్య, స్వప్న, కళ్యాణి, సీఐటీయూ నాయకులు ప్రాణేష్, రాజు, దేవపుత్ర, కేవీపీఎస్ నాయకులు జి.అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండగ సంబరాలు..

**- రమణీయం కామన్న ఊరేగింపు వేడుకలు - వర్షాలు, పంటలు, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలి**
**- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు, యువకులు మజ్జిగబండి, బయలాట**



**హొళగుంద, మార్చి 03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని శ్రీ ఉరవకొండ మహాస్వాములమఠం పరిసర ప్రాంతంలో హోలి పండగ సందర్భంగా మంగళశారం కర్ణాటక జానపద సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సాయంత్రం కామన్న ఊరేగింపు కార్యక్రమం కనుల పండువగా సాగింది. ముందుగా మఠం వద్ద కామన్నకు సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్ఐ దిలీప్‌కుమార్, మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, సర్పంచ్ తనయుడు పంపాతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అత్యంత శోభాయమానంగా అలంకరించిన ఏనుగుపై కామన్న విగ్రహాన్ని ఉంచి మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు ప్రారంభించారు. ఇందులో భాగంగా అక్కడి పెద్దలు, యువకులు ప్రదర్శించిన మజ్జిగ బండి, బయలు నాటకం, చిన్నారుల వివిధ వేషభూషణలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే అర్ధరాత్రి ఉరవకొండస్వామి మఠం వద్దకు చేరుకుని కామన్న దహనం చేశరు. ఈ సందర్భంగా కార్యక్రమం యొక్క విశేషతలను అక్కడి ప్రజలను వివరణ కోరగా ఇది ఒక్క కర్ణాటక సంప్రదాయ ఉత్సవం, రతి మన్మథుల చరిత్రను తెలిపే కార్యక్రమం అని తెలిపారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరపడం వల్ల గ్రామంలో సుభిక్షంగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా వస్తాయని, గ్రామాలు సస్యశ్యామలంగా కళకళ్లాడుతూ ఉంటుందని ప్రజల మాట. అలాగే ఈ కార్యక్రమం ప్రతి ఏటా రైతన్నలు తమ పంటలు చేతికందిన తర్వాత యువకులు, పెద్దలు కలిసికట్టుగా ఏకమై ఆనందోత్సవాలతో ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. అలాగే మంగళవారం ఉదయం కామన్న మృతదేహం ఊరేగింపు, కామన్నకు పునర్జన్మమ్మ రావడంతో పెళ్లి ఊరేగింపు ఉదయం 11 గంటలకు పెద్దలు, యువకులు ఆనందోత్సవాలతో వసంతోత్సవం (రంగులు చల్లుకుని)తో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్ఐ దిలీప్‌కుమార్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## వెల్దుర్తిలో రోడ్డుపనులు ప్రారంభం



**వెల్దుర్తి, మార్చి 3, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని పశులోని దేవాలయం వీధి రాణితోటలో మంగళవారం సిసి రోడ్డు పనులను తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ నాయకులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహాకారంతో ఈ రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. పట్టణంలోని పలు వీధుల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. తెదేపా నాయకులు కిట్టు, మల్లికార్జున, హరి,గిడ్డయ్య,వార్డుసభ్యులు శంకర్,రాజేష్,హరి,బాష,హమీద్ పాల్గొన్నారు.

## పాక్షిక చంద్రగ్రహణం



**గడివేముల, మార్చి 03, ప్రభాతవార్త :** గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన గల దక్షిణ కాశీగా పేరు పొందిన భోగేశ్వరంలోని దుర్గా సమేత భోగేశ్వర ఆలయానికి పాక్షిక చంద్రగ్రహణం కారణంగా మంగళవారంనాడు మూసి వేశారు. మంగళవారం సాయంత్రం 6;47 గంటలకు పాక్షిక చంద్రగ్రహణం ముగిశాక ఆలయంలో శుద్ధి, పుణ్యాహవచనం కార్యక్రమం నిర్వహించి, భక్తులకు శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి పున:ర్దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



**దేవనకొండ, మార్చి 03, ప్రభాతవార్త;** గుండెపోటుకు గురై కటిక వీరేష్ అనే యువకుడు మృతిచెందిన ఘటన మండలకేంద్రమైన దేవనకొండలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దేవనకొండకు చెందిన కటిక నరేష్(32) అనే యువకుడు మటన్ షాపు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. గుండెపోటుతో యువకుడు నరేష్ మృతి చెందడం పట్ల కుటుంబంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## అంగన్‌వాడీల అరెస్టుకు నిరసనగా పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా




**కర్నూలు మున్సిపల్, మార్చి 3, ప్రభాతవార్త.ః** అంగన్‌వాడీ టీచర్లు తమ వేతనాలు పెంచాలని విజయవాడ ధర్నా చౌక్ చేపట్టిన మహాధర్నాను పోలీసులు భగ్నం చేసి అర్ధరాత్రి అంగన్‌వాడీలను అరెస్టుచేయడం సిగ్గుచేటని సిఐటీయు జిల్లా నాయకులు మేకల రాజు, రైతు సంఘం నాయకులు సామన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలయ్యలు విమర్శించారు. అంగన్‌వాడీల అరెస్టును నిరసిస్తు పాలములపాడు పోలీస్‌స్టేషన్ ఎదుట అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## చెడుపై మంచి విజయం హోలి వేడుకలు



**నందవరం, మార్చి 3, ప్రభాతవార్త.ః** మండల కేంద్రమైన నందవరంలో శ్రీరామలింగేశ్వరస్వామి కుర్నియూత్ చెడుపై మంచిని విజయం సాధించిన హోలి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హోలి పండుగ హిందూ సాంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగ అన్నారు. ఈపండుగ ప్రహ్లాదుడు మరియు హిరణ్యకశివుడు తన కుమారుడు ప్రహ్లాదుడిని చంపడానికి ప్రయత్నించారు. కానీ ప్రహ్లాదుడు విష్ణువు భక్తుడు కావడంతో అతను రక్షించపబడ్డాడు. హోలి పండుగ ముందురోజు రాత్రి కామప్ప శివ పీఠికను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి అనంతరం హోలికా దహనం (కామప్ప) చేశామన్నారు. ఈపండుగ సామాజిక సమానత్వాన్ని స్నేహాన్ని మరియు ప్రేమను అప్యాయతను పెంచిందని తెలిపారు. ఈకార్యక్రమంలో బుడిగే ఈరన్న, బుడిగే శంకర్, పంపయ్య, జోగి అదిశేషు, జల్లు తిమ్మప్ప, వేణు, కన్నా చిదిగే సోమశేఖర్, అంపన్న పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సంఘం నాయకులను విడుదల చేయాలి

**వెల్దుర్తి, మార్చి3, ప్రభాతవార్త :** విజయవాడలో ఈనెల2న శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏపి అంగన్‌వాడీల సంఘం నాయకుల వద్దకు ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని పంపి ధర్నాను భగ్నం చేసేందుకు కుట్రతో అక్రమంగా అరెస్టు చేసిన తమ వారిని విడుదల చేయాలని ఏపి అంగన్‌వాడీల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు చాందినీ అన్నారు.స్థానిక ఏఐటియుసి కార్యాలయం నుంచి నాయకులు, అంగన్‌వాడీటీచర్లతో కలిసి మంగళవారం ర్యాలీగా పాతబస్టాండ్ చేరుకున్నారు.అక్కడ ఉన్న రాజ్యాంగనిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీటీచర్లు,సంఘం నాయకులు, ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టమోటా.. రైతుకు కన్నీళ్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అనుకూలమైన వాతావరణ ఉంటుంది. దీంతో రైతులు టమోటా, ఉల్లి తదితర పంటలు బాగా సాగు చేస్తారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. తాజాగా టమోటా పంటకు కూడా ఎకరాకు రూ.50 వేలకు మించి పెట్టుబడులు పెట్టారు. ఆ ప్రాంతంలోని పత్తికొండ, దేవనకొండ, ఆస్పరి, తుగ్గలి తదితర మండలాల్లో టమోటా సాగు బాగా ఉంటుంది. ఈ దఫా టమోటా పంట చాలా బాగా వచ్చింది. అయితే రాబడి పెరిగిందనే కారణంతో వ్యాపారులు పంట ధరను తగ్గిస్తూ ఉన్నారు. జనవరి నెల మొదట్లో రూ.10 నుంచి రూ.20 వరకు కిలో టమోటాలు కొన్నారు. క్రమంగా తగ్గుతూ ప్రస్తుతం రెండు రూపాయల నుంచి రూపాయి వరకు ధర పలుకుతుంది. అయితే ఇక్కడ ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. టమోటా రైతులకు కిలో రూపాయి నుంచి రెండు రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నప్పటికీ మార్కెట్లో వినియోగదారులకు మాత్రం 20 రూపాయలు చొప్పున అమ్ముతున్నారు. పత్తికొండ మార్కెట్లో 30 కేజీల టమాటా బాక్స్ ధర కేవలం 30 రూపాయలు మాత్రమే పలుకుతుండటం గమనార్హం. అంటే కిలో టమాటా ఒక్క రూపాయికే అమ్ముడుపోతోంది. విత్తనాలు, ఎరువులు, సాగు కోసం వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు, కనీసం మార్కెట్‌కు పంటను తీసుకురావడానికి అయ్యే రవాణా ఖర్చులు కూడా రాకపోవడంతో వారు మార్కెట్ యార్డులోనే భోరుమంటున్నారు. పంటను అమ్ముకోలేక, ఇంటికి తిరిగి తీసుకెళ్లలేక దిక్కుతోచని స్థితిలో కొంతమంది రైతులు టమాటాలను రోడ్డుపైనే పారబోసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. నందికొట్కూరులో టమాటా ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సుబ్బారెడ్డి అనే రైతు రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని, రూ. 3 లక్షల పెట్టుబడితో సాగు చేసినా, మార్కెట్ ధరలు లేక పెట్టుబడి కూడా రాక టమాటాలను రోడ్డుపై పారబోయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితిలో చాలామంది రైతులు దిక్కుతోచిన పరిస్థితులు ఉన్నారు. ధరల పతనానికి వ్యాపారుల సిండికేట్ ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. హోల్ సేల్ మార్కెట్లలో వ్యాపారులు అంతా ఒక్కటై తక్కువ ధరకే పంటను అడుగుతున్నారని, ప్రభుత్వం దీనిపై జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇతర ప్రాంతాలలోని ప్రధాన హోల్ సేల్ మార్కెట్లలోనూ ఇంచుమించు ఇదే పరిస్థితి నెలకొంది. దిగుబడి పెరగడం ఒక కారణమైతే, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు లేకపోవడం, ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించకపోవడం రైతులకు శాపంగా మారింది. చేతికి వచ్చిన పంటను కళ్లముందే పారబోస్తూ రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కక, అప్పుల ఊబిలో కూరుకుపోతున్న తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరుతున్నారు

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో..

**: ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు మంచినీటి ట్యాంకు పంపిణీ**



**ఆత్మకూరు, మార్చి 3, ప్రభాతవార్త :** పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాలలో చదువు అభ్యసించిన పూర్వ విద్యార్థులు 1986 1990 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు మానవత్వం చాటుకొని అందరి సహకారంతో మంగళవారం పట్టణంలోని ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్లో మంచినీటి స్టీల్ ట్యాంకును ఏర్పాటుచేసి ప్రయాణికులకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త పూర్వ విద్యార్థుల అధ్యక్షులు వై. యుగంధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణ సేవ భావం కలిగి ఉండాలని అన్నారు సుదూర ప్రాంతాల నుంచి ఎంతోమంది ప్రయాణికులు వచ్చిపోయే ప్రయాణికులను బస్టాండ్ ఆవరణంలో డబ్బులు పెట్టి కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు మంచినీటి సౌకర్యం కల్పించడం వల్ల ప్రయాణికులకు ఉచితంగా నీరు లభించనుంది అని అన్నారు రాత్రివేళ సమయంలో ప్రయాణికులు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్వ విద్యార్థుల చేయితతో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలపై అలుపెరగని నాయకుడిగా ఉంటూ పూర్వా విద్యార్థుల కలయికతో మానవత్వం చాటుకొని సేవా కార్యక్రమాలలో వై. యుగంధర్ రెడ్డి ఎంతో చురుగ్గా పాల్గొంటున్నారు ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు స్టీల్ మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేయడంపై పూర్వ విద్యార్థులకు వివిధ గ్రామాల ప్రయాణికులు మీడియా ముఖంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ కోటయ్య నాయక్ గ్యారేజ్ సెక్షన్ అధికారి సుబ్రహ్మణ్యం ఆఫీస్ సిబ్బంది శీలయ్య ఆర్టీసీ ఉపాధ్యాయులు జక్కం, దాసు ఉద్యోగులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళల అభివృద్ధికి పెద్దపీట

**- కెసికెనాల్ చైర్మన్**



**మహానంది, మార్చి 3, ప్రభాతవార్త.ః** కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెట్టపీట వేస్తుందని నంద్యాల కెసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. గాజులపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళా కొండారెడ్డి ఆధ్వర్యంలో దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పొయ్యిలను పంపిణి చేశారు. అంతకు ముందే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్వినిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, మండల క్లస్టర్ ఇంచార్జీ నరాల చంద్రమౌలీశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామలా జనార్ధన్‌రెడ్డి, మహానంది దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు గంగిశెట్టి మల్లికార్జున, శ్రీకాంత్‌యాదవ్, ఉమాదేవి, మండల యూనిట్ ఇంచార్జీ రాముడుగౌడ్, టీడీపీ నాయకులు ఉల్లి మధు, నందిపల్లె మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆత్మకూరు మార్కెట్‌యార్డు మెంబరు లాలమ్మ పాల్గొన్నారు.

## రైతులు స్ప్రేర్ పంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, మార్చి 03, ప్రభాతవార్త;** రైతులు స్ప్రేర్ పంపులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. మండలంలోని చెల్లెలచెలిమల గ్రామంలో అక్షిత ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు 50 శాతం సబ్సిడీతో స్ప్రేర్ పంపులను అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ చేతులమీదుగా రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అక్షిత ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. రైతులు వీటిని వినియోగించుకుని, వ్యవసాయ రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్షిత చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అంజిస్వామి, గ్రామ సర్పంచ్ రామప్పప, టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# రాజకీయ వేధింపులు.. పరిశ్రమల తరలింపులు..

: రాష్ట్రంలో అరాచక పాలన... రెడ్ బుక్‌తో రాజ్యాంగ హత్య.. బహిరంగ చర్చకు సవాల్.. ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి..



**కర్నూలు అర్బన్, మార్చి 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అరాచక పాలన సాగుతోందని, రెడ్ బుక్ అమలు పేరుతో కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందని వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కర్నూలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ వేధింపులు పరిశ్రమల తరలింపులు, కూటమి నేతల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని, దీనివల్ల భయంతో ప్రజలు గ్రామాలు ఖాళీ చేసి వెళ్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న వేధింపు ధోరణి వల్ల రాష్ట్రం నుండి భారీ పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై బహిరంగ చర్చకు సవాల్ ! విసిరారు పెట్టుబడులు ఎక్క?: 18 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెస్తామని చెప్పిన చంద్రబాబు, ఆ మాటలను కేవలం ప్రకటనలకే పరిమితంచేశారని విమర్శించారు. ఇటీవల జరిగిన దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయో, ఎంతమందికి ఉపాధి లభించిందో ప్రజలకుస్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. బహిరంగ చర్చకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రికు సవాల్ విసురుతూ. రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. కార్మికుల వంచన లాఠీ ఛార్జీలపై ఆగ్రహం కార్మికులను, ప్రభుత్వ సిబ్బంది దిని ఈ ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఇకపోతే అంగన్‌వాడీల ఆవేదన అంగన్‌వాడీలు,ఆశావర్కర్లు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే, వారిపై లాఠీ ఛార్జీలు చేయించడం దుర్మార్గమని పేర్కొన్నారు. వైఎస్ జగన్ పాలనే ఆదర్శం అని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల నుంచి మున్సిపల్ కార్మికుల వరకు అందరి జీతాలను పెంచిన ఘనత కేవలం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు మాటల గారడీ ని ప్రజలు గమనిస్తున్నారని, కార్మిక లోకం ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తుందని గౌతమ్ రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ఎదరుట దర్నా



**కోవెలకుంట్ల, మార్చి 3, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌ఎదుట అంగన్‌వాడీ వర్కర్లు దర్నా చేపట్టి అనంతరము యస్ఐ మల్లికార్జునరెడ్డికి వినతి పత్రము అందించారు. ఈ దర్నా కార్యక్రమం సిపియం నాయకులు సుదాకరు నేతృత్వంలో చేపట్టారు. అంగన్‌వాడీ వర్కరు అక్రమంగా అరెస్టు చేవంగరని నిరసిస్తు దర్నా చేపట్టారు అనంతరము యస్ఐకి వినతి పత్రము అందించారు.

## కంపమల్లలోఅగ్నిప్రమాదము

**కోవెలకుంట్ల, మార్చి 3, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంపమల్ల గ్రామంలో అగ్నిప్రమాదము సంభవించింది.సమయానికి అందరు ఇళ్ల వద్ద ఉండటము ప్రమాదము తప్పింది. కోవెలకుంట్ల మండలంఒని కంపమల్ల గ్రామంలో మంగలవారము మద్యహ్నాము అనుకోకుండా అగ్ని ప్రమదాము సంభవించింది. ఈ ప్రమాదము అనుకుని చాలా గడ్డి వాములు కూడ ఉన్నాయి. అయితే ప్రమాదము జరిగిన వెంటను సర్పంచు అగ్నిమాపక కేంద్రానికి సమాచారము అందించి యంత్రము వచ్చేలోపే ట్రాక్టర్లతో నీటి తెప్పించి మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక యంత్రము వచ్చి పూర్తిగా మంటలను అర్పారు. దీనితో పెనుప్రమాదము తప్పినట్లు అయింది.

## సంతపేటలో అక్రమాలు తొలగింపు..

: 30లక్షలతో సిసి రోడ్డు



**కోవెలకుంట్ల, మార్చి 3,ప్రభాతవార్త :** పట్టణంలో ఎంతో చరిత్ర కలిగిన సంత పేటలోచాలా కాలము నుండి రోడ్డు అక్రమించిన వారిని తొలగించి రూ.30లక్షలతో సిసి రోడ్డు నిర్మాణమునకు అంకురార్పణచేపట్టారు. కోవెలకుంట్ల మేజరు గ్రామ పంచాయితీలో ఈఓగా ప్రకాశ్‌నాయుడు వచ్చినప్పటి నుండి ఒక కొత్త వరవడని సృష్టించి పట్టణము మంత్రి బిసి జనార్దనరెడ్డి అదేశాలతో పట్టణ రూపు రేఖలు మార్చుతున్నారు. అందులో బాగంగా అసునత్రివద్ద అక్రమాల తొలగింపుతో పాటు పారిశుద్య కార్యక్రమాలు చేపట్టి అక్కడ పూల మొక్కలు నాటించాడము ఇలా ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టారు. అందులో బాగంగా నేడు అక్రమణకు పెట్టింది పేరుగాంచిన సంతపేటలో యస్ఐ మల్లికార్జునరెడ్డి సహాకారముతో వాటిని తొలగిస్తున్నారు. త్వరలోనే ఈ వీదిలో చౌడేశ్వరి గుడి వద్దనుండి జెండా చెట్టు వరకు రూ 300000లకు సిసి రోడ్డు వేయడానికి సిద్దం చేశారు.

## కార్మికుల కడుపులు కాలుతున్నాయి..!




**నంద్యాల, మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి :** పెద్దాసుపత్రిలో నిత్యము వేల టన్నుల కంపును పొడి, తడిచెత్తను దూరము చేస్తు మాకడుపుతు కాలుతున్నాయి జీతితు ఇచ్చి అదుకోవాలని శానిటేషన్ కార్మికులు అంటున్నారు. నంద్యాల జిల్లా ఏరియా అసుపత్రి 94 మంది శనిటేషన్ కార్మికులు పని చేస్తున్నారు. వీరు పద్మావతి ఏజెన్సీ కింద కార్మికులుగా పనిచేస్తున్నారు. మొదటి రెండు నెలలు జీతాలు బాగానే ఇచ్చారు. అటు తర్వాత మూడునెలలుగా జీతాలు ఇవ్వకుండమా కడుపలు కోట్టుతున్నా రంటూ అసుపత్రి ఎదుట దర్నా చేపట్టారు. అనంతరము అవరణములో రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపారు. ఇక్కడ 94మంది పనిచేస్తున్నామ ఎంతోమందికి సంబందించిన మురికి వారి కంపును ఇక్కడి నుండి దూరముగా తీసుకుని వెల్లి అసుపత్రిని శుబ్రంగా ఉంచుతున్నాము.అలాంటటి మాకు మూడ నెలలుగా జీతాలు ఇవ్వకుండా మార్చుతున్నారు. అదే మేము ఇక్కడ రోజు ఇక్కడ పని చెయ్యకుండా ఉంటే అసుపత్రికి ఒకరోగముతో వచ్చిన వారికి మూడు నాల్గు రోగాలు అంటుకుంటా యని చెప్పారు. మేము శుబ్రంగా ఉంచక పోతే ఇక్కడ పని చేస్తు వైద్యలు కూడరోగాలు బారీన పడుకతప్పదని అన్నారు ఇప్పటికైన మా జీతాలు ఇచ్చి మా కడపుతు మాడకుండా చూడాలని కోరారు.

## ఘనంగా హోలి పండుగ ఉత్సవాలు



**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్తప్రతినిధి :** గిరిజను పండుగల్లో అతిముఖ్యమైన పండుగ హోలి ఈ పండుగను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. పట్టణాల్లో అయితే కులాలకు మతాలకు అతీతంగా పండుగను జరుపుకోగా గ్రామీణ ప్రాంతాలో గిరిజనులు మాత్రమే ఈ పండుగరు జరుపుకున్నారు. ఉదయము నుండి స్త్రీ,పురుష బేదము లేకుండా వసంతము చల్లుకుంటు పండుగను అచరించారు.అలాగే కొందరికి శ్రీకృష్ణునిని వేగదారణ వేసి అయనతో రంగేళి జరుపుకున్నారు. అనంతరము భక్తి శ్రద్దలతో తమ ఇష్టదైవమును పూజలు చేశారు.

## అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ధర్నా..




**ఆదోనిలీగల్, మార్చి 03, ప్రభావతార్త;** విజయవాడలో అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా మంగళవారం ఆదోని పట్టణంలో సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు రాస్తారోకో చేపట్టారు. స్థానిక మున్సిపల్ గ్రౌండ్ నుంచి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీగా భీమా సర్కిల్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. అనంతరం టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఉద్దేశించి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, రిజ్వాన, సరోజమ్మ, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, జె.రామాంజనేయులు, తిప్పన్న, వీరారెడ్డి మాట్లాడారు. వేతనాలు పెంచాలని అంగన్‌వాడీలు శాంతియుంగా ప్రజాస్వామ్యబద్ధంగా విజయవాడలోని అలంకార్ సెంటర్‌లో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం తెల్లవారుజామున 4 గంటల సమయంలో టెంట్లను కూల్చివేసి అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన అంగన్‌వాడీలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి, సంక్షేమ పథకాలు అమలు చేసి, పీఎఫ్, ఈఎస్ఐ బీమా సౌకర్యాలను కల్పించాలన్నారు. లేనిపక్షంలో దశలవారీగా మరో ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. అంగన్‌వాడీ లీడర్లు రిజ్వానా, లలిత, కరుణ, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం



**శ్రీశైలంప్రాజేక్టు,మార్చి03,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న వైద్యశాలకు మంగళవారంనాడు తెలంగాణా రాష్ట్రం వాస్తవ్యులు బోడుప్పల్ మహేందర్ యాదవ్,కల్వకుర్తి శ్రీనివాస్ దాతలు శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు విరాళంగా పలురకాల మందులను అందజేసారు.ఈ సందర్భంగా దాతలు మాట్లడుతూ ఈ ఔషదాల విలువ సుమారు రూ.1.58,460/-ల వరకు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు తమ వంతుగా మందులను విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం సిబ్బంది,అన్నదానం జి.మల్లికార్జున పాల్గొన్నారు.

## గోర్ బోలి బాష సంస్కృతిని కాపాడుకోవాలి

**కర్నూలు విద్య, మార్చి 3, ప్రభాతవార్త.:** నగరంలోని గోర్ బంజరాలు ఐక్యమత్యంగా పండుగలను కలిసి జరుపుకోవాలని, గోర్ భాష సంస్కృతిని కాపాడుకోవాలని కమిటీ సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు ఎస్ఐ సోమ్లా నాయక్ పేర్కొన్నారు. మంగళవారం హోలీ పండుగ సందర్భంగా గోర్ బంజారా కమిటీ ఆధ్వర్యంలో డోన్ రోడ్డులోని మరియూరి గ్రీన్ ల్యాండ్ నందు గోర్ బంజారా పెద్దలు సోమ్లా నాయక్ గృహం నందు హోలీ సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో గోర్ బంజార ముఖ్యనాయకులు ఆర్ కైలాస్ నాయక్, ఏఎస్ఐ బద్దు నాయక్, పోస్టల్ నాగరాజు నాయక్, టీచర్ రవీంద్రనాయక్, ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్ నాయక్, స్వామి నాయక్, సీమ కృష్ణ, టీచర్ సేవా నాయక్, సర్వేయర్ బాలు నాయక్, యోగేష్ నాయక్ తదితర గోర్ బంజార ఉద్యోగులు, విద్యార్థులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దోమల నివారణకే ఫాగింగ్ సేవలు

ఇంచార్జీ ఈవో రామకృష్ణా

**రుద్రవరం, మార్చి 3, ప్రభాతవార్త:** మండల కే ంద్రంలోని రు ద్రవరంలో మంగళవారం దోమల నివారణ కోసం ఫాగింగ్ సేవలు నిర్వహించినట్లు ఇంచార్జీ ఈవో వడ్డె రామకృష తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ దోమల బెడద నుండి ప్రజలను కాపాడటానికి ప్రజల ఆరోగ్యం కోసం దోమల నివారణకు మండల కేంద్రంలో పలు వీధుల వెంట ఫాగింగ్‌సేవలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట గ్రామ పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## రోటరీ క్లబ్ అధ్యక్షులుగా గంగిరెడ్డి సెక్రెటరీగా మల్లారెడ్డి



**డోన్, మార్చి 3, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలో ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థ అయిన రోటరీ క్లబ్ అధ్యక్షులుగా గంగిరెడ్డిని సెక్రెటరీగా మల్లారెడ్డిని మంగళవారం రోటరీ క్లబ్ ఫౌండర్ రాజా విజయకుమార్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు వారిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను ప్రజలకు ఆకర్షిస్తున్నాయి ఫౌండర్ రాజా విజయకుమార్ పర్యవేక్షణలో చాలామందిని అధ్యక్షులుగా ఎంపిక చేసి వారి ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం స్వచ్ఛంద సేవలు చేయడం డోన్ పట్టణంలో రోటరీ క్లబ్ అంటే అందరికి స్వచ్ఛందంగా సాయం చేసే సభ్యులు రోటరీ క్లబ్ లో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మాజీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న నూతన ఎంపీపీ ఎన్నిక

**జూపాడుబంగ్లా, మార్చి 3, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండల పరిషత్ నూతన ఎంపిపి ఎన్నిక ఈ నెల 10 వతేదిన నిర్వహించాలని ఎన్నికల కమీషన్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎంపిడిఓ గోపిక ృష్ణ మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఎంపిపి పై అవిశ్వాస తీర్మాన సమావేశం ఆర్డీఓ ఆధ్వర్యంలో జనవరి 1 తేదిన నిర్వహించారన్నారు. మండల పరిషత్‌లోని మొత్తం 9 మంది ఎంపిటిసీలలో 7 మంది సభ్యులు సువర్ణమ్మను పదవి నుంచి తొలగించాలని చేతులెత్తి మద్దతు ప్రకటించారు. ఈ నివేదికను ఆర్డీఓ పంచాయితీ రాజ్ ఛీఫ్ సెక్రటరీకి పంపడం జరిగింది. దీంతో ఖాళీగా ఏర్పడిన ఎంపిపి స్థానంలో నూతన ఎంపిపిగా ఎన్నికకు మార్గం సుగమైందన్నారు. మార్చి 10 న జరగబోవు ఎన్నికలో ఎంపిపిటిసి సభ్యులందరు పాల్గొనాలని నూతన ఎంపిపిని ఎన్నికోవాలని ఎంపిడిఓ కోరారు.

## తాత్కాలిక ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన వెంకట రమణమ్మ



**జూపాడుబంగ్లా, మార్చి 3, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండల తాతా ్కలిక ఎంపిపిగా వెంకటరమణమ్మ మంగళవారం భాద్యతలు చేపట్టారు. ఎంపిపిగా పనిచేస్తున్న సువర్ణమ్మపై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుండి తొలగించారు. ఎంపిపి పదవి ఖాళీ ఏర్పడింది. నూతన ఎంపిపిగా ఎన్నికైంత వరకు ఉపాధ్యాక్షురాలుగా పని చేస్తున్న వెంకటరమణను ఎంపిపిగా కొనసాగించాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆమె పదవి భాద్యతలు చేపట్టారు. ఎంపిడిఓ గోపిక ృష్ణ, సిబ్బంది తాత్కాలిక ఎంపిపికి బోక్కే అందజేసి సాదారంగా ఆహ్వానించారు. వెంకటరమణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

## నేడు వాహనాల వేలం



**హాలహర్వి, మార్చి 3, ప్రభాతవార్త;** హాలహర్వి మండలంలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలకు బుధవారం వేలం నిర్వహిస్తున్నట్లు హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు మంగళవారం విలేకరు లకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ కేసుల్లో వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వాహనాలను వేలం వేస్తామన్నారు. ఇందులో 3 కార్లు, 44ద్విచక్ర వాహనాలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

## భక్తులకు ఉచిత వైద్యసేవల కోసమే వైద్యశిబిరం



**ఆళ్లగడ్డ, మార్చి 3, ప్రభాతవార్త.:** అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత ్సవాలకు వచ్చే భక్తుల ఆరోగ్యం కోసం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగిందని ఇండియన రెడ్‌క్రాస్‌సొసైటి అండ్ గ్రామీణ సంక్షేమ సంఘం ఆళ్లగడ్డ తాలూక అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం అహోబిలం బ్రహ్మోత ్సవాల సందర్భంగా అహోబిల మఠం కార్యాలయం దగ్గర ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి అండ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత ్సరాల నుండి అహోబిలం బ్రహ్మోత ్సవాలకు వచ్చే భక్తులక ఉచిత వైద్యసేవలు సొసైటి తరుపున అందిస్తున్నామన్నారు. ఈబ్రహ్మోత ్సవాల సమయంలో 3, 4 తేదిల్లో భక్తులకు ఉచిత వైద్యసేవలు అందిస్తామన్నారు. భక్తులందరు ఆరోగ్యంగా శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకొని ఆయన కృపకు పాత్రులు కావాలని తెలిపారు. తాలూకలోని అయా గ్రామీణ వైద్యులు విజయ్‌కాంత్‌రెడ్డి, తిరుపాల్‌యాదవ్, మస్కమ్ వలి, వీరేష్, గుర్రప ్ప, విజయ్‌కుమార్, ఈశ్వర్, నాగేంద్ర, మౌలాలి, రాజు, శివనాగు, మధుబాబు పాల్గొన్నారు.

## రంగస్వామికి ఘన సన్మానం



**ఆదోనిలీగల్, మార్చి 03, ప్రభాతవార్త;** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ఇటీవల ఎన్నికైన శ్రీ చిన్నరంగస్వామి (చిట్టిబాబు)కు మంగళవారం ఆదోనిలో ఘన సన్మానం చేశారు. పట్టణంలోని శ్రీ మంగళ ఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో గూళ్యం గ్రామానికి చెందిన నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు గజమాల వేసి శాలువాతో ఘన సన్మానం చేశారు. చిన్నరంగస్వామి ఒక ఇంజినీర్‌గా, టీడీపీ నాయకుడిగా మంచిపేరు గడించారన్నారు. శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థాన పాలకమండలి సభ్యులుగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గూళ్యం గ్రామస్తులు కడమని వీరేష్, సర్పంచ్ స్వామేష్, గాది, శివలింగ, నారాయణ, కోట్ల వీరస్వామి, శేఖర్, సత్య, ఆదోనికి చెందిన క్రిష్ణ, శివ పాల్గొన్నారు.

## పుశుగ్రాసం దగ్ధం..



**పాములపాడు, మార్చి 3, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని చెలిమిల్ల గ్రామంలో రైతు మనోహర్‌కు సంబం ధించిన పశుగ్రాసం దగ్ధం అయింది. రైతు వివరాల మేరకు ఇటీవల కాలంలో పశుగ్రాసం ట్రాక్టర్ రూ.50 వేల చొప్పున నాలుగు ట్రాక్టర్లు కొనుగోలు చేశానని మంగళవారం మధ్యాహ్నం ఉన్నట్లు ఉండి మంటలు రావడంతో గ్రామస్థులు గమనించి చుట్టుపక్కల వారందరు నీళ్లు చల్లి అరే ందుకు ప్రయత్నించినా మంటలు అదుపుకాకపోవడంతో ఆత్మకూరు అగ్నిమాపక కేం ద్రానికి సమాచారం ఇవ్వడం తో అగ్నిమాపక సిబ్బంది సకాలంలోవచ్చి మంటలను అదుపుచేయడంతో చుట్టుపక్కలున్న గడ్డివాము లకు ప్రమాదం తప్పింది. రైతుకు దాదాపు రూ.50 వేల నుండి లక్షరూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

## నిర్దిష్ట లక్ష్యాల సాధన శౌర్యతోనే సాధ్యం

**కర్నూలు, మార్చి 3, ప్రభాతవార్త :** నాణ్యమైన నిర్దిష్ట అవసరాల లక్ష్యాల సాధన ఛేదన శౌర్య శ్రేణి తోనే సాధ్యమని ఎస్కార్ట్స్ కుబోట చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ నందా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగు మార్కెట్ లో తమ పట్టును పెంపొందించు కోవడానికి, ప్రాంతీయంగా విస్తరించడానికి శౌర్య సిరీస్ ప్రారంభం తమలక్ష్యాలకు అనుగుణంగా ఉందని ఆయన చెప్పారు. తమ ఉత్పత్తుల అభివృద్ధి అనేది సాధారణ ప్లాట్‌ఫారంల కంటే క్షేత్ర స్థాయి పరిస్థితుల ఆధారంగానే మొదలవుతుందని డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అకిరా కాటూ అన్నారు. దక్షిణ భారత దేశ మార్కెట్లో వరి సాగు, మా గాని భూముల్లో అత్యంత కఠినమైన పనులను కూడా నమ్మకంతో పూర్తి చేసే విధంగా శౌర్య ప్రత్యేకంగా రూపొందించినట్లు వివరించారు. వరి సాగు విభాగంలో తమ భాగస్వామ్యం మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నట్లు హోల్ టైమ్ డైరెక్టర్, సిఎఫ్ఓ భరత్ మదన్ అన్నారు. ప్రాంతాలవారీగా తమ ట్రాక్టర్ పోర్టు పోలియో కూర్పు మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పవర్ ట్రాక్ శౌర్య ప్రత్యేకంగా మాగాణి కోసమే రూపొందించ బడిందని అన్నారు. సులభమైన మలుపులు తిరిగే సామర్థం సీలింగ్ రక్షణ, బహుముఖ పిటివో కాన్ఫిగరేషన్లు దక్షిణ భారతదేశ మార్కెట్లోని ఒరి పండించే రైతుల పని అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ సిరీస్ అన్ని అధికృత పవర్ ట్రాక్ డీలర్ల వద్ద అందుబాటులో ఉందని చెప్పారు.

## నూతన ధర్మకర్త మండలికి ధరఖాస్తు చేసుకోండి

**బండిఆత్మకూరు, మార్చి 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శ్రీవిష్ణునందీశ్వరస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలికి ధరఖాస్తు చేసుకోవాలని ఆలయ అధికారి వేణునాథ్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ధర్మకర్తల మండలి సమయం ముగియడంతో సోమవారం నూతన ధర్మకర్తల మండలి నియమకం కొరకు నోటిఫికేషన్ వచ్చిందన్నారు. అసక్తిగల వారు ఈనెల 20లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తులు నేరుగా గానీ, పోస్టులో గానీ, జిల్లా దేవాదాయశాఖ రైతునగరం నందు సమర్పించుకోవాలని సూచించారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్..



**కోసిగి, మార్చి 3, ప్రభాతవార్త :** ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానం చేర్చేందుకు వారి భద్రతే లక్ష్యంగా ఆటో డ్రైవర్లు విధులు నిర్వర్తించాలని కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డి కోరారు.. మంగళవారం కోసిగిలో ఉంటున్న ఆటో డ్రైవర ్లకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు.. ఎస్ఐ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు.. ముఖ ్యంగా ఆటోలలో ఓవర్ లోడ్ అంటే కింద పైన ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు.. నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేసుకుంటూ సెల్ ఫోన్‌లో మాట్లాడరాదన్నారు.. డ్రైవింగ్ సమయంలో అసలు సెల్‌ఫోన్ వాడరాదన్నారు.. వాహనాలు నిలుపు స్థలంలోనే అంటే నిర్ణీత ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయాలని సూచించారు.. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది..

## పంచాయతన దేవస్థాన నిర్మాణాలు మహాద్భుతం



**కోడుమూరు,మార్చి 3, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో భారీ వ్యయంతో నిర్మించతలపెట్టిన పంచాయతన దేవస్థాన నిర్మాణాలు మహాద్భుతంగా ఉన్నాయని ఒక ప్రముఖ సిమెంట్ కంపెనీకి దక్షణ భారత అధికారుల బృందం అభివర్ణించారు. మంగళవారం సాయంత్రం ఒక ప్రముఖ సిమెంట్ కంపెనీకి చెందిన హెడ్ అధికార బృందంకు చెందిన పట్టాభి రఘువరన్,ఎపి,తెలంగాణ హెడ్ అరుణాచలంలు ఇక్కడి ఆలయ నిర్మాణాలను పరిశీలించి,సందర్శించారు. ఇక్కడ పంచాయతన పద్దతిలో నిర్మించతలపెట్టిన హరిహర క్షేత్ర నిర్మాణాలు మహాద్భుతంగా ఉన్నాయన్నారు. ఇక్కడ జరిగే నిర్మాణాలను చూస్తే తమిళనాడులో ఉండే దేవాలయాల మాదిరిగా ఉన్నాయన్నారు. ఆలయం ప్రతిష్టత ఎంతో గొప్పతనం ఉట్టిపడే విధంగా ఉన్నాయని, ఆలయ నిర్మాణాలల్లో శిల్ప కళ భక్తిని చాటే విధంగా మార్గదర్శకాలు సూచిస్తున్నాయన్నారు. ఈ నిర్మాణాలు భావితరాలకు గుర్తుండి పోయేలా ఉన్నాయని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డిని,ఆలయ కమిటి సభ్యులను అభినందించారు. రాబోయే రోజుల్లో తమ ప్రాంతాల నుంచి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి ఆలయ సన్నిధికి వెళ్లే ముందు ఇక్కడి దేవాలయంను తప్పని సరిగా సందర్శిస్తామన్నారు. ఈ నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసేందుకు దేవ దేవుని సంకల్పం కలి ్పంచాలని ఆశాబావం వ్యక్తం చేశారు. ఎంతో విశిష్టతతో జరిగే ఈ నిర్మాణాలకు తమ కంపెనీ నుంచి తప్పని సరిగా సహకారం ఉంటుందన్నారు.టెక్నికల్ హెడ్ భువన్,బ్రాండింగ్ అధికారి శ్రీధర్, అమర్నాథ్‌రెడ్డి, డార్జన్,ఆలయ కమిటి సభ్యులు ఎద్దుల సూర్యారెడ్డి, ఎద్దుల సురేంద్ర, పెనుమాడ రాజశేఖర్,ఎస్.జి దామోదర్, వేణు, విజయ్, రామక్రిష్ణ, వెంకటేశ్వరరెడ్డి, మధు, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

## విలక్షణతతో విజయ శక్తి సంబరం తరతరాల నమ్మకం కోసమే..

**కర్నూలు, మార్చి 3, ప్రభాతవార్త :** విలక్షణతతో విజయ శక్తి సంబరం తరతరాల నమ్మకం క్నోస, యువత యొక్క ప్రతిధ్వనించే ఆకాంక్షలను గ్రహించేది బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ అని చీఫ్ మార్కెటింగ్, ఫెర్నార్డ్ రికార్డు ఇండియా దేవి శ్రీ దాస్ గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టైల్ మరియు ప్రతిష్టతతో పాటు విజయ శక్తిని " ద వన్ అండ్ వోన్లీ " విలక్షణతో ప్రోత్సహింపబడిన విజయం యొక్క కొత్త ఆలోచన నిర్వ చనాన్ని బ్లెండర్స్ ప్రైడ్ ఎల్లప్పుడు విశ్వసిస్తుందన్నారు. యువత యొక్క ప్రతిధ్వనించే ఆకాంక్షలను గ్రహిస్తూ ప్రేరేపించే సాంస్క ృతిక నాయకునిగా తమ స్థానాన్ని మరింత శక్తివంతం చేస్తోందన్నారు. అంతేకాకుండా తరతరాల కోసం విజయం యొక్క ఆలోచనను మెరుగుపరిచిన సాంస్క ృతిక దిగ్గజం అన్నారు. ముగ్గురు నాయకులతో చిత్రీకరించబడింది అవంతి నాగరథ్, కిరణ్ చాహల్, మహిళా శర్మ ప్రతి ఒక్కరూ బ్రాండ్ యొక్క భిన్నమైన రూపాన్ని ప్రదర్శిస్తారని తెలిపారు.

## ఉమ్మాయిపల్లె తాండలో హోలి సంబరాలు



**కొలిమిగుండ్ల, మార్చి 3, ప్రభాతవార్త.:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఉమ్మాయిపల్లె తాండలో మంగళవారం హోలి పండుగ సందర్భంగా తాండ సర్పంచ్ లక్ష్మీదేవి, లైన్ ఇన్‌స్పెక్టర్ జయనాయక్ ఆధ్వర్యంలో హోలి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద సాంప్రదాయ పద్దతిలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్ ్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోలి పండుగ సందర్భంగా చిన్నపిల్లల నుండి వృద్దుల వరకు తాండవాసులందరు రంగులు పూసుకుంటూ ఉత్సాంగా హోలి సంబరాలు తాండలో పండుగవాతావరణంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీనునాయక్, బాసా నాయక్, లక్ష్మీనాయక్, బాలి నాయక్, తాండ పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హోలి వేడుకలు

**పాములపాడు, మార్చి 3, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని భానుముక్కల గ్రామంలో లంబాడీలు ఘనంగా హోలి వేడుకలు నిర్వహించుకున్నారు. రంగులు చల్లుకొని లంబాడి పాటలకు నృత్యాలు చేసు_ లంబాడిల ఆచారబద్దంగా సంతోషంగా హోలి వేడకలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో లంబాడి సంఘం నాయకులు రాము నాయక్, బాలు నాయక్, మల్లిఖార్జున నాయక్, శివ నాయక్, రామంజినాయక్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యం.. వృద్దుడికి తీవ్రగాయాలు



**బండిఆత్మకూరు, మార్చి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బండిఆత్మకూరు బస్టాండ్‌లో డ్రైవర్ నిర్లక్ష ్యంతో ఒక వృద్దుడు బస్సు కిందపడి తీవ్రగాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే బండిఆత్మకూరు గ్రామానికి చెందిన బాలన్న ఆయన భార్యతో కలిసి నంద్యాలకు వెళ్లాలని బండిఆత్మకూరు బస్టాండ్‌కు చేరుకున్నారు. నంద్యాలకు వెళ్లడానికి బస్సు ఎక్కుతుండగా మొదట బాలన్న భార్య బస్సు ఎక్కగా బాలన్న అనే వృద్దుడు బస్సు ఎక్కుతుండగా డ్రైవర్‌కు బస్సు అపమని చెబుతున్నా కదిలించడంతో వృద్దుడు బాలన్న సడన్‌గా కిందపడిపోయాడు, ఆయన కాలిపై నుండి బస్సు ఎక్కిపోవడంతో తీవ్రగాయాలు అయ్యాయి. మెరుగైన చికిత్స కోసం నంద్యాల నుండి కర్నూలుకు తరలించారు. కేవలం ఆర్టీసి డ్రైవర్ నిర్లక్ష్య కారణంగానే వృద్దుడు ప్రాణాపాయం తప్పి తీవ్రగాయాలతో బయటపడ్డారు. ఇప్పటికైనా ఆర్టీసి డ్రైవర్లుఉ ప్రయాణికులు బస్సు ఎక్కునప్పుడు, దిగునప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థినులు ఉద్యోగార్థులుగా కాకుండా.. ఉద్యోగదాతలుగా ఎదగాలి..!




**కర్నూలు విద్య, మార్చి 3, ప్రభాతవార్త.:** విద్యార్థినులు ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగదాతలుగా ఎదగాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని మహిళా పారిశ్రామిక వేత్తల సాధికారత కోసం అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. మంగళవారం ఆశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన ఒప్పందం – కల్ట్ అరేనా సాంకేతిక వర్క్‌స్పెస్ ప్రారంభించారు. కార్యక్రమంలో డా.హాఫీజ్ బాషా, డా.నవీన్ లు మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత కోసం అవగాహన ఒప ్పందంపై సంతకాలు చేశారు. పారిశ్రామిక రంగంలో ముందుకు రావడానికి మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్టార్టప్ మార్గనిర్దేశం, ఇను ్కుబేషన్ సపోర్ట్, నిపుణుల ఉపన్యాసాలు, పరిశ్రమలతో పరస్పర చర్యల అవకాశాలు కల్పించబడనున్నాయి. ఈసందర్భంగా డా.హాఫీజ్ బాషా మాట్లాడుతూ మహిళల సాధికారతకు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడం అత్యంత అవసరమని తెలిపారు. డా.నవీన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం విద్యార్థినుల్లో వ్యాపార అవగాహనను పెంపొందించి సృజనాత్మకమైన ఆలోచనలను విజయవంతంగా వ్యాపారాలుగా మారుసు ్తందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం ద్వారా మహిళలు, విద్యార్థినులు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగల సామార్థా ్యన్ని సంపాదించుకోవాలని కళాశాలయ యాజమాన్యం పేర్కొంది.


**Dhone Municipality, R.S Road, Dhone,**
**Telephone No 08516 - 223281,**
**e-mail id: mc.dhone@cdma.gov.in**

E-Tender :
Tender Notification No:- 04/SCSP/2025-26/E1,14,15,17 to 24 and 27,28,29 General Funds/2025-26/E1, and 05 No's Box Tender Dt.02/03/2026 of Dhone Municipality.

| | |
|---|---|
| Name of the Grant | General Funds 2025-26.<br>SCSP Funds 2025-26. |
| No. of works | 03 No's 1st Call<br>10 No's 2nd Call<br>01 No's 4th Call (SCSP)<br>05 Nos Box Tender |
| Last date and time of receipt of Tenders and sealed quotations | 21.03.2026 Time: 04:30 P.M<br>10.03.2026 Time: 04:30 P.M |

E-Tender Website : https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications / Communication : mc.dhone@cdma.gov.in
Note: Any addendum / Corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact: No's: 9949588370 & 9949588372 Further details can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in.

Sd/-( S.Prasad Goud)
Commissioner,
Dhone Municipality.

04 page 4_04 page 4.qxd 03-03-2026 PM 11:12 Page 1



# నాటు సారాయి.. నిర్మూలనకు కఠిన చర్యలు

**: సారాయి విక్రయదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపండి**
**: నవోదయము2.0ద్వారా పునరావాస కార్యాచరణవేగవంతము**

**నంద్యాల, మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి :**
జిల్లాలో నాటు సారాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశాలు జారీ చేశారు. సోమవారము రాత్రి ప్రొద్దుపోయిన పిదప ఎక్సైజ్ శాఖ అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ నాటు సారాయి జీవనాదారము పెట్టుకుని జీవించే వారికి ప్రతగ్యామ్నా మార్గాలు చూపాలన్నారు. గతంలో వారికి నవోదయ కింద పునరావానము కల్పించామని ఇప్పుడు కూడా అలాగే నవోదాయ 2.0 కింద పునరావాపము కల్పించే కార్యచరణ వేగవంతము చేయాలని అదికారులకు సూచించారు. ప్రస్తుము జిల్లా 222 కుటుంబాలుఈ సారాచి వ్యాపారమే జీవనాదారము ఉన్నారని వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి పునరావాసము కల్పించే



కార్యక్రమము వేగవంతము చేయాలన్నారు. ఎ,బి,సి కేటిగిరిల్లో 129 గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పారు. సిల్క్ దేవలప్మఎంటు శిక్షణలతో యువతకు ఉపాది అవకాశాలు కల్పించాలని చెప్పారు. మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా అర్థిక బలోపితము చేస్తామని చెప్పారు. పశుపోషణ తూనేటిగల పెంపకము పై పురుషులకు మార్గాలు చూపుతామన్నారు. నాటు సారాయి ,కల్లీ ఉత్పత్తులపై కేసులు నమోదు చేయాలని అదేశించారు. ప్రజా అరోగ్య రక్షణే లక్ష్యం జిల్లా యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేయాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు. నాటు సారాయి ఉత్పత్తులు మాని వస్తే వారికి పునరావానము కల్పించి తీరుతామని దీనితో మీరు అందరిలాగే తలెత్తుకు గర్వంగా జీవించడానికి అవకాశము ఉంటుందని సారాయి విక్రేతలకు కలెక్టరు పిలుపునిచ్చారు

# అక్రమ అరెస్టులపై.. అంగన్‌వాడీలు కన్నెర్ర..!

**– అంగన్‌వాడీలు రాస్తారోకో..ఆందోళన..**

**కోసిగి, మార్చి 3, ప్రభాతవార్త :**
న్యాయమైన కోర్కెలు పట్ల తమకు వేతనాలు పెంచాలని అంగన్‌వాడీలు ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తే దీనిని సహించని ప్రభుత్వం వారికి అక్రమంగా అరెస్ట్ చేయడంపై అంగన్‌వాడీలు కన్నెర్ర చేసారు..మంగళవారం కోసిగిలోని వైఎస్సార్ సర్కిల్ నందు సిఐటియు నేతృత్వంలో వారు ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రాముడు, వీరేష్, హనుమంతులు మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ వేతనాలు పెంచాలని శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా విజయవాడలో ధర్న చౌక్‌లో ఆందోళన నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారి టెంట ్లను కూల్చివేసి నాయకులను, కార్యకర్తలను నిర్భందించి అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని దారుణమని, దీనిని ఖండిస్తున్నా మనా ్నరు.. అంగన్‌వాడీలు ప్రభుత్వ సంక్షేమ



పథకాలలో తాము భాగస్వాములుగా ఉంటూ పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్న వీరికి చాలీచాలని వేతనాలు ఇస్తుండడంతో కుటుంబాలుముందుకు సాగడం లేదన్నారు. అంగన్‌వాడీల ఉద్యోగులకు వేతనాలను పెంచి వారి ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు..ముఖ్యంగా గ్రాచ్యూటీ అమలు చేసి ఆదుకోవాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు హెప్సి బరాణి, లూసమ్మ, వనజ, వరలక్ష్మి, పద్మ, మద్దమ్మ, లలితమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశైలం ఆలయద్వారాలు మూసివేత



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి03,ప్రభాతవార్త :**
శ్రీశైలం ఆలయం మంగళవారంనాడు చంద్రగ్రహణం కారణంగా ఉధయం 6.గంటల నుండి ఆలయ ద్వారాలు మూసివేయ బడ్డాయి. తిరిగి రాత్రి గం.7.30లకు ఆలయ ద్వారాలు తేరచి ఆలయశుద్ధి,మంగళవాయిధ్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ, పూజాది కార్యక్రమాలు నిర్వహించి రాత్రి గం.9.00లకు శ్రీస్వామి అమ్మవార్ల మహామంగళ హారతులు జరిపించబడ్డాయి.రాత్రి గం.9.00ల నుండి రాత్రి గం.10.00లవరకు భక్తులకు శ్రీస్వామి వారి అలంకార దర్శనం,శ్రీఅమ్మవారి దర్శనం కల్పించబడింది. ఆలయ ప్రాంగణంలోని పరివార ఆలయ ద్వారాలు మరియు సాక్షిగణపతి,హాటకేశ్వరం-పాలధార పంచధార మరియు శిఖరేశ్వరం మొదలైన ఉపాలయాల ద్వారాలు కూడా మూసివేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు,ఏఈఓ వెంకటేశ్వరరావు,పర్యవేక్షకుడు హర్యానాయక్,సిఎస్ఓ శ్రీనివాస రావు, ఆలయ ప్రధానార్చకులు వీరన్నస్వామి పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు..

**– తప్పిన ప్రమాదం**

**దేవనకొండ, మార్చి 03, ప్రభాతవార్త;**



గుంకల్ డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం గుంతకల్లు నుంచి కర్నూలు వైపు వెళ్తుండగా దేవనకొండ మండలంలోని వీరాంపల్లి స్టేజి వద్ద అదుపు తప్పింది. బస్సు డ్రైవర్ న్యూట్రల్‌లో నడుపుతుండగా స్టీరింగ్ స్ట్రక్ కావడంతో అదుపు తప్పి రోడ్డు పక్కకు వెళ్లింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పన్నులతోనే ప్రగతి



**కర్నూలు మున్సిపల్, మార్చి 3, ప్రభాతవార్త,ః**
నగర ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రగతి సాధ్యమని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్ చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన నగర పాలక కార్యాలయంలోని పన్నుల వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ సెలవు దినమైనా ఆదివారం, పండుగ దినాల్లో సైతం నగర ప్రజలు తమ అస్తిపన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్సు రుసుములు చెల్లించవచ్చని తెలిపారు. వచ్చే నెలతో ప్రస్తుతం ఆర్థికసంవత ్సరం ముగియనున్న నేపథ్యంలో మార్చి 31 వరకు నగరపాలక కార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను సెలవురోజుల్లో సైతం పన్నులు చెల్లించేందుకు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని యూపిఐ ప్లాట్‌ఫారం ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మొలగవల్లి కొట్టాలలో గడ్డివాము ధగ్ధం

**ఆలూరు,మార్చి 3,ప్రభాతవార్త :**
మండల పరిదిలోని మొలగవల్లి కొట్టాలలో మంగళవారం దుగ్గ నూరు జయన్నకు చెందిన రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. గత సంవత్సరం పశువుల మేత కోసం 50 వేలు పెట్టుబడి పెట్టి వరిగడ్డి కొని వామి వేయగా ఈ ఏడాది కూడ రూ.50 వేలు పెట్టి వరగడ్డి, రూ.30 వేలతో జొన్న సొప్ప కొని మొత్తం వామి వేసి కంచెవేసి భద్రపరుచుకున్నాడు. అయితే చెత్త సేకరన కేంద్రంలో పొడి చెత్తను సేకరించి చెత్త సేకరణ కేంద్రంలో వేశారు. పారిశుద్య కార్మికులు వెళ్ళిన అనంతరం చెత్తబండి బూడిదలో నిప్పురవ్వ ఉండి అది రగులుతూ గాలికి వామిదొడ్డి వైపు వచ్చి గడ్డివామి అంటుకోవడంతో ఆగ్నికి ఆహుతి కావడాన్ని చుటు ప్రక్కల వారు గమనించి ఫైర్ ఇంజన్‌వారికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను ఆదుపు చేశారు. కావున ప్రభుత్వం నష్టపోయిన రైతును ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. దాదాపు రూ. 80 వేలు నష్టం జరిగినట్లు భాధితుడు తెలిపారు.



# ఏడేళ్ళు గడిచిన అందని.. సి.సి. రోడ్డు బిల్లులు

**తుగ్గలి,మార్చి 3,ప్రభాతవార్త:**
మండల పరిదిలోని సూర్యతాండా, బాటతాండా, మీటే తాండా గ్రామాల్లో 2017-18 ఆర్తిక సంవత్సరంలో నిర్మించిన సీ.సీ రోడ్లకు సంభందించిన బిల్లులు ఇప్పటికీ చెల్లించక పోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తి అయి సంవత్సరాలు గడిచిన బిల్లులు అందక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వారు తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వ హాయాంలోనే నిభంధనల ప్రకారమే సిసి రోడ్లు నిర్మాణ పనుల బిల్లులను ఏ మాత్రం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంభందిత



అధికారులను పలుమార్లు సంధ్రించినప్పటికి ఎం బుక్కులు లేవు అన్ని సీసీ రోడ్లకు సంభంధించిన ఎస్టీమేషన్ పత్రాలు. తీసుకురండని అంటూ అదికారులు నిర్లక్ష్యంగా సమాదానం చెబుతున్నారని, గతంలోనే సిసి రోడ్లకు సంభందించిన అన్ని పత్రాలను అదికారులకు ఇచ్చామని అయినప్పటికి అధికారులు తప్పించుకునే దోరణిలో పొంతలేని సమాధానాలు ఇస్తున్నారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు అంధక చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతు మానసికంగా కృంగిపోతున్నామన్నారు. ఇప్పటికైనా సంభందింత ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని వారు కోరారు.

# పైపుల మార్పుకు.. ప్రజల సహకారం అవసరం

**– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, మార్చి 3, ప్రభాతవార్తః**
నగరంలోని డ్రైనేజీ కాల్వల్లో తాగునీటిపైపుల మార్పునకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్ అమినిటీస్ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి డ్రైనేజి కాల్వల్లో కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి అమినిటీస్ కార్యదర్శి క్షేత్రస్థాయిలో వెళ్లి అతిసారం ప్రభలకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక



దృష్టిసారించాలని సూచించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా డ్రైనేజీ కాల్వల్లో తాగునీటి పైపులైన్లు ఉండకుండా చూడడం అత్యంత అవసరమని తెలిపారు. కలుషిత నీటి వల్ల అతిసారం వంటి వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందు వల్ల ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా ఈ పనులు పూర్తికావని ప్రతి ఇంటి యజమాని బాధ్యతతో స్పందించి స్థానిక సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. ఈకాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, ఎఈ మనోహర్‌రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వృషభరాజముల.. బలప్రదర్శన పోటీలు

**ఆళ్లగడ్డ, మార్చి 3, ప్రభాతవార్త,ః**
అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత ్సవాల సందర్బంగా మంగళవారం వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే దివంగత గంగుల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థంగా గంగుల కటుంబ సభ్యుల సారధ్యంలో నందా ్యల మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి చేతుల మీదుగా పోటీలను ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా తండ్రి హయాం నుండి పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ప్రతియేటా శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత ్సవాల సమయంలో వృషభరాజముల బలప్రదర్శన పోటీలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు పాలపండ్ల వృషభరాజముల పోటీలు, రెండవ రోజు పెద్ద వృషభరాజముల బలప్రదర్శన పోటీలు కొనసాగుతాయన్నారు. శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆశీ



స్సులు రైతులకు, ప్రజలకు ఎల్లవేళల ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈపోటీలను తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు, రైతులు ప్రముఖులు తిలకించారు. ఈకార్య క్రమంలో గంగుల సుదర్శన్‌రెడ్డి, యువనాయకులు గంగుల ఫణికృష్ణారెడ్డి, గంగుల భరత్‌కుమార్‌రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఏపీ ఎరుకల సంఘం ఉపాధ్యక్షులు నాసారి వెంకటేశ్వర్లు, ఆళ్లగడ్డ వైస్ ఎంపీపీ నాసారి నరసింహాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్ యాగంటి,నందవరం ఆలయాల మూసివేత



**బనగానపల్లె మార్చి 3 ప్రభాత్వవార్త :**
దేశ వ్యాప్తంగా కేతుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో సంప్రదాయ ఆచారాల ప్రకారం బనగానపల్లె మండలంలోని ఆలయాలను తాత్కాలికంగా మూసేశారు. ప్రధానంగా మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామీ దేవస్థానం, నందవరం శ్రీ చౌడేశ్వరి మాత దేవస్థానం ఆలయ ప్రధాన ఆలయ,గాలిగోపురం తలుపులను ఉదయం 6.30 గంటలు ముసివేశారు. గ్రహణం ముగిసిన అనంతరం బుధవారం శుద్ధి కార్యక్రమాల తర్వాత ఉదయం 6.30 గంటలకు తిరిగి భక్తులకు దర్శనానికి అనుమతి ఇవ్వనున్నారు.

## దస్తగిరి స్వామికి వెండిఖడ్గం సమర్పణ

**చాగలమర్రి, మార్చి 3, ప్రభాతవార్త,ః**
మండలంలోని పెద్దవంగలి గ్రామంలో శ్రీహాజరత్ దస్తగిరి స్వామి ఉరుసు సందర భ్ంగా అదే గ్రామానికి షేక్ కమాల్ బాషా అనేభక్తుడు తమ మొక్కులు తీర్చుకునేందుకు 1.65 లక్షలు విలువచేసి వెండి ఖడ్గాన్ని స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కమాల్ బాషా సాంప్రదాయ పద్దతిలో మేళతాళాలతో ఊరేగింపుగా దర్గావద్దకు తీసుకుపోయి ఫతేహాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దసరాల మాబు షరిఫ్, పగిడ్యాల షరీఫ్, దర్గా కమిటీ సభ్యులు ముల్లా లాలు బాష, ఇర్ఫాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగల హల్చల్ ఒకే రోజు మూడు కాలనీల లో దోపిడీ



**ఆదోని క్రైమ్ మార్చి 2 ప్రభాతవార్త:**



ఆదోని పట్టణంలో 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగలు రెచ్చిపోయారు. పలు కాలనీల్లో ఒకే రోజు వరుస దొంగతనాలకు పాల్పడి స్థానికులను భయాందోళనలకు గురిచేశారు. నగదు, బంగారంతో ఉడాయించారు.కత్తి ఆంజనేయులు కాలనీ నివాసముంటున్న రాము అనే బ్యాంక్ ఉద్యోగి ఇంట్లో దొంగలు చొరబడ్డారు. హాస్పిటల్ లో తండ్రి ఆపరేషన్ కోసం తెచ్చుకున్న డబ్బులను బీరువా పగులగొట్టి 1,50,000 రూపాయల నగదు, 6 గ్రాముల బంగారం, 30 తులాల వెండి వస్తువులను అపహరించారు. పద్మావతి నగర్ లో రాజు అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు 20 వేల రూపాయల నగదు, 2 గ్రాముల బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపోయాడు. సాయి నగర్ కాలనీలో కూడా దొంగలు చోరీకి ప్రయత్నించినప్పటికీ, అది విఫలమైనట్లు సమాచారం. వరుస చోరీలతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దొంగలు చేతివాటం ప్రదర్శించడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. వరుస చోరీలపై సమాచారం అందుకున్న 3 టౌన్ పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## జిల్లా న్యాయవాదుల సాధరణ ఎన్నికలు

**: 30న నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధికారిక ప్రకటన**

**కర్నూలు లీగల్ మార్చి 03, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం 2026-2027 సంబంధించిన సాధారణ ఎన్నికలను ఈ నెల 30న సోమవారం నిర్వహించనున్నట్లు డిస్టిక్ బార్ అసోసియేషన్ అధికారిక ప్రకటన వెలువడించింది. కీలక పదవుల కోసం పోటీకి అభ్యర్థులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈసారి నాయకత్వం ఎవరి చేతుల్లోకి వెళ్తుందన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఈ ఎన్నికలు కర్నూలు న్యాయవర్గాల్లో కీలకంగా మారాయి. ప్రస్తుతం అధ్యక్షుడుగా పి. హరినాథ్ చౌదరి, ముఖ్య కార్యదర్శిగా ఎం. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా ఎం. త్రివిక్రమ్, జాయింట్ సెక్రటరీగా ఎం. బాల సుబ్రహ్మణ్యం, ట్రజరర్గా ఎం. గౌతమ్, క్రీడ, సాంస్క ృతిక కార్యదర్శిగా బి. సుధాకర్, మహిళా ప్రతినిధిగా హెచ్.కే. అరుణ, గ్రంథాలయ కార్యదర్శిగా పి. చంద్ర శేఖర్ ఉన్నారు. ఈ సారి ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారనేది ఈ నెల చివరన తేలనుంది.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**– కేసు నమోదు చేసిన పోలీసులు**

**మంత్రాలయం, మార్చి 03, ప్రభాతవార్త;**
మండలంలోని మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో కాచాపురం ఫారెస్టులో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు మంగళవారం పోలీసులు గుర్తించారు. మాధవరం ఇన్‌చార్జి ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా శాదీపుర ప్రాంతానికి చెందిన అమర్(30) అనే వ్యక్తి బెంగళూరు పట్టణంలో జైల్ వార్డెన్గఆ పని చేస్తున్నాడు. అయితే కొద్ది నెలల క్రితం ఓ కేసు విషయంలో ఆ వ్యక్తి విధుల నుంచి సస్పెండ్ అయ్యాడు. ఇందుకుగానూ జీవితంపై విరక్తి చెంది రైలులో వచ్చి కాచాపురం ఫారెస్టులో ఓ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సుమారు వారం రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కర్నూలు నుంచి వచ్చిన వైద్యాధికారులు పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహాలు తనిఖీ



**నందికొట్కూరు,మార్చి 3,ప్రభాతవార్త:**
పట్టణంలోని బీసీ బాలుర ఫ్రీ మెట్రిక్ మరియు కళాశాల బాలుర వసతి గృహాలను జిల్లా బీసీ సంక్షేమశాఖ మరియు సాధికారత అధికారి ఈ.జగ్గయ్య అకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఇంటర్, పదవ తరగతి విద్యార్థులు బాగా రాసి మంచి ఉత్తీర్ణత వాతం శాధించాలని అందుకు తగిన సలహాలు, సూచనలు ఆయన తెలిపారు. అలాగే వసతి గృహా పరిసరాలను, వంటగది, స్టోర్ రూమ్, రికార్డులను పరిశీలించి, విద్యార్తులకు అందిస్తున్న మెనూ ను తనిఖీ చేశారు. హాస్టల్ నిర్వహణ పని తీరుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఢభ్ల్యూఒ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పటిక లింగేశ్వర ఆలయంలో హోమాలు



**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త, ప్రతినిధిః**
నంద్యాల పట్టణం ఎన్‌జివో కాలని నందు వెలసిన స్పటిక లింగేశ్వర ఆలయంలో మంగళవారం పాల్గుణ మాస పౌర్ణమి చంద్రగ్రహణం సందర్భంగా నిర్వాహకులు యోగానంద ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఉదయం స్పటిక లింగేశ్వరునికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు లోక కళ్యాణార్థం సామూహిక శాంతి హోమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గాంధీ, మురళి, అనిల్, రఘునాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, యోగా సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**చాగలమర్రి, మార్చి 3, ప్రభాతవార్తః**
మండలంలోని పెద్దవంగలి గ్రామంలో శ్రీహాజరత్ దస్తగిరి స్వామి ఉరుసు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అన్నదాన కమిటీ సభ్యులు బిఎం షబ్బీర్, పాల షరీఫ్, లాల్ బాష ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉరుసుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 10 వేల మంది భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని ఈఅన్నదాన కార్యక్రమం రెండు రోజుల పాటు కొనసాగుతుందని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రతిఒక్కరు ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.